## క్లుప్తంగా

### ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



ఎయిడ్స్‌పై అవగాహనకు ఆస్పత్రి ఆవరణలో ముగ్గులు వేసిన నర్సింగ్ విద్యార్థినులు

కుప్పం: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కేర్ ఎన్జీఓ ప్రతినిధి డాక్టర్ ప్రవీణ్ అన్నారు. గురువారం కుప్పం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఎయిడ్స్‌పై రంగోలితో అవగాహన కల్పించారు. కుప్పం నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ముగ్గులు వేసి బహుమతులు పొందారు. ప్రవీణ్ మాట్లాడుతూ, ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే ఎయిడ్స్ నివారించడం సాధ్యమేమీ కాదన్నారు. విద్యార్థులకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు.

### సేంద్రియ రాగి పంట నమూనా సేకరణ



రాగి పంటను పరిశీలిస్తున్న అధికారులు

శాంతిపురం: మండలంలోని సి.బండపల్లె, చిన్నూరు, 64 పెద్దూరు గ్రామాల వద్ద సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో పండించిన రాగి పంటలను రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణ అథారిటీ అధికారి పి.వెంకట్రావు గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. సాగు విధానాలు, సస్యరక్షణ, వన్యమృగాల బెడద నుంచి పంటలను కాపాడుకునేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. రాగి పంట నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపుతామన్నారు. రసాయనరహితంగా పండిన రాగి పంటను విదేశాలకు ఎగుమతి చేస్తే అధిక ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ అన్నపూర్ణదేవి, వ్యవసాయాధికారి అప్పోజి, సర్పంచ్ కుమారరాజ పాల్గొన్నారు.

### జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక



జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం

గంగవరం: పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లె జెడ్పీ హైస్కూల్ విద్యార్థి గుణశేఖర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం ఈశ్వరప్రసాద్ గురువారం తెలిపారు. ఇటీవల చౌడేపల్లెలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్–17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల బాలుర విభాగంలో గుణశేఖర్ ప్రతిభ కనబరచి ఎంపికయ్యాడని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 7 నుంచి 11వ తేదీ వరకూ తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లాలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఆంధ్రజట్టు తరపున పాల్గొంటున్నట్టు తెలిపారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపుతాం

- చిత్తూరు ఎమ్మెల్సీ భరత్



కుప్పం రూరల్: ఎమ్మెల్సీ భరత్‌కు స్వాగతం పలుకుతున్న మొట్లచేను గ్రామస్తులు

కుప్పం రూరల్: కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని ఆదరిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపుతామని ఎమ్మెల్సీ భరత్ పునరుద్ఘాటించారు. గురువారం కుప్పం మండలం మొట్లచేనులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి బుక్‌లెట్లతో ప్రజలకు తెలియజేశారు. భరత్ మాట్లాడుతూ, 3 దశాబ్దాలకు పైగా ఒకే వ్యక్తినే ఇక్కడ గెలిపిస్తున్నారని, ఆయన తన హోదా పెంచుకున్నాడేగానీ నియోజకవర్గం అభివృద్ధిని విస్మరించారని, ప్రజలకు అందుబాటులో కూడా ఆయన లేరని చంద్రబాబునాయుడును ఉద్దేశించి అన్నారు. తాను నిరంతరం ప్రజలకు అందుబాటు ఉంటూ, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ పర్యాయం కుప్పంలో వైఎస్సార్ సీపీకి అవకాశం ఇస్తే నిజమైన అభివృద్ధి ఏమిటో చేసి చూపుతామన్నారు. ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గమైనప్పటికీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కుప్పం అభివృద్ధికి కూడా ఎనలేని ప్రాధాన్యతనిచ్చి, నిధులు కేటాయిస్తున్నారన్నారు. యువత, ఓటర్లు ఆలోచించి రాబోవు ఎన్నికల్లో తమ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, నాయకులు కుట్టి, మల్లప్ప, స్థానికులు పాల్గొన్నారు.

**జగనన్న లేఅవుట్ పనుల పరిశీలన**

రామకుప్పం: స్థానిక జగనన్న లే అవుట్‌లో జరుగుతున్న పనులను గురువారం చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పరిశీలించారు. రామకుప్పంలో అదనంగా మరో లే అవుట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలో అర్హులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని, జగనన్న లే అవుట్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మురళీకృష్ణ, తహసీల్దార్ మురళి, వైస్ సర్పంచ్ ఏజస్, వార్డు సభ్యుడు అబ్దుల్, చెంగారెడ్డి పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబానికీ మంచి



దండికుప్పంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: ప్రతి కుటుంబానికీ మంచి చేసి, వివిధ సంక్షేమ పథకాలతో ఆదుకున్న వారిని ఆదరించాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు. గురువారం దండికుప్పంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే తపనతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. ఎన్నికల హామీల్లో 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. అబద్ధపు హామీలతో వంచించేందుకు ఆరితేరిన వారు మళ్లీ వస్తే తగిన బుద్ధి చెప్పాలని చంద్రబాబునాయుడు, టీడీపీని ఉద్దేశించి అన్నారు. ఆ తర్వాత గ్రామ సచివాలయంలో పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్లు బుల్లెట్ దండపాణి, విజలాపురం బాబురెడ్డి, నాయకులు పెద్దన్న, మునిరత్నంగౌడు, రఘురామిరెడ్డి, రామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, సురేష్, శ్రీనివాసులు, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టైలర్లతో కలసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

### థ్యాంక్యూ జగనన్నా!

- టైలర్ల ఖాతాలకు జగనన్న చేదోడు జమ

రామకుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మండలంలోని టైలర్లు కృతజ్ఞతలు తెలిపారు. జగనన్న చేదోడు పథకం కింద మండలంలోని టైలర్ల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కావడంతో స్థానిక ఆటో సర్కిల్‌లో గురువారం రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ సీఎంకు కృతజ్ఞతలు చెబుతూ హర్షం వ్యక్తం చేసింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్ హాజరై భారీ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. భరత్ మాట్లాడుతూ, కర్షక, కార్మిక వర్గాల అభ్యున్నతికి సీఎం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మురళీకృష్ణ, రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఫి, సెక్రటరీ మహమ్మద్, కోశాధికారి కుప్పుస్వామి నాయక్, పలువురు టైలర్లు పాల్గొన్నారు.

### భరత్‌ను ఆదరించండి



మహిళలకు సారె ఇస్తున్న దుర్గ, నాయకులు

శాంతిపురం: కుప్పం ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్సీ భరత్‌ను ఆదరించి, ఆశీర్వదించాలని ఆయన సతీమణి దుర్గ కోరారు. గురువారం ఆమె కడపల్లె పంచాయతీలోని తిమ్మరాజుపల్లె, బీఎం గొల్లపల్లె, కర్లగట్ట గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలకు చీర, పసుపు–కుంకుమలను సారెగా అందజేసి మాట్లాడారు. పొలం పనుల్లో ఉన్న రైతుల వద్దకు వెళ్లి ఆశీస్సులు కోరారు. మహిళా రైతులు, వ్యవసాయ కూలీలకు అక్కడే చీరలను అందజేశారు. భరత్‌ను ఆదరిస్తే నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమ్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, స్థానిక సర్పంచ్ పాపమ్మ, నాయకులు కృష్ణ, గోవిందన్, చలపతి, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్యసేవలు ముఖ్యం



అర్బన్ హెల్త్ సెంటర్‌లో సమీక్షిస్తున్న డీసీహెచ్‌ఎస్

పుంగనూరు: గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందివ్వాలని, అలాగే ప్రతి రోజూ గ్రామాలను సందర్శించాలని డీసీహెచ్‌ఎస్ ప్రభావతి డాక్టర్లను, వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆమె ఆర్‌సీహెచ్ రాంమోహన్‌తో కలిసి పట్టణంలోని ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. డాక్టర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బందితో సమీక్షించారు. వర్షాల నేపథ్యంలో గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఎప్పటికప్పుడు చికిత్స చేయడమే కాకుండా టీకాలు వేయాలన్నారు. మెడికలాఫీసర్లు డాక్టర్లు సల్మాబేగం, తేజశ్రీ, రంజిత, సూపర్‌వైజర్లు మురళిబాబు, హరిప్రసాద్‌రెడ్డి, సరస్వతి, ఆనంద, దేవప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల మీద ‘మృత్యు తీగలు’

- విద్యుత్ లైన్ సమస్యను నివేదించిన గుట్టకింద దళితవాడ వాసులు



దళితులతో మాట్లాడుతున్న అధికారులు

రొంపిచెర్ల: ఇళ్ల మీదుగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైను మార్చాలని గుట్టకింద దళితవాడ గ్రామస్తులు తహసీల్దార్ అమరనాథ్, ఎస్‌ఐ కృష్ణయ్యను కోరారు. గురువారం బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలోని గుట్టకింద దళితవాడలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామసభలో దళితులు సమస్యలు నివేదించారు. గ్రామంలో ఇళ్ల పైన ఉన్న విద్యుత్ తీగల వల్ల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి సమస్య ఉందని వీటిని పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ అందుతున్నాయా, లేదా? అని అధికారులు ఆరా తీశారు. వలంటీర్ల ద్వారా తమకు ఇళ్ల ముంగిటకే అన్నీ అందుతున్నాయని గ్రామస్తులు చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వో మహేష్, సీనియర్ అసిస్టెంట్ ముబారక్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

### ఘనంగా కుంభాభిషేకం



రామకుప్పం: మండలంలోని అయ్యప్పగానిపల్లెలో నూతనంగా గంగమ్మ దేవాలయంలో కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన, హోమాలు శాస్త్రోక్తంగా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడ్డ తేజు, వెంకటేష్

గంగవరం: ఈచర్ వాహనాన్ని ఎదురుగా ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం రాత్రి ఈ సంఘటన మండలంలోని గండ్రాజుపల్లె ఫ్లైఓవర్‌పైన చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. మండలంలోని సరమట్లపల్లెకు చెందిన తేజు(26) డ్రైవర్‌గా, జెఆర్ కొత్తపల్లె వాసి వెంకటేష్(44) క్షురకునిగా పని చేస్తున్నారు. ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంలో బార్డర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. గండ్రాజుపల్లె ఫ్లైఓవర్‌పై ఆపోజిట్ మార్గంలో వెళ్తూ ఎదురుగా వస్తున్న ఈచర్ వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలయ్యాయి. హైవే పోలీసులు అక్కడికి చేరుకుని వారినిపలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



81 చిన్న ఉప్పరపల్లెలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సిద్ధులమ్మ

సోమల: వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు.గురువారం మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లె సచివాలయ పరిధిలో సర్పంచ్ సిద్దులమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీతోపాటు ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఈ గ్రామ సచివాలయ పరిధిలో అభివృద్ధి కోసం రూ.50.58 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసిందని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేసిన దాఖలాలు లేవన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతమ్మ, వైస్ ఎంపీపీ ప్రభాకర, జేసీఎస్ మండల కన్వీనర్ మంజునాథ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేముల హరినాథ, మాజీ సర్పంచ్ మునుస్వామి, వాటర్‌షెడ్ చైర్‌పర్సన్ పుష్పావతి, నియోజకవర్గ సోషల్ మీడియా కో–కన్వీనర్ షేక్ బాషా, పలువురు నేతలు పాల్గొన్నారు.

# పనులు ప్రారంభించకపోతే 236 ఇళ్ల పట్టాలు రద్దు



సమీక్షిస్తున్న మండల ప్రత్యేకాధికారి మురళీధర్

రొంపిచెర్ల: మండలంలో ఇంత వరకు ప్రారంభం కాని 236 ఇళ్లను రద్దు చేస్తామని మండల ప్రత్యేకాధికారి మురళీధర్ ప్రకటించారు. ఇళ్ల నిర్మాణాలపై గురువారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షించారు. మండలంలో 236 ఇళ్ల పనులు పునాదులకే పరిమితమయ్యాయని, 10 రోజుల్లో పనులు ప్రారంభించని పక్షంలో ఆ ఇళ్ల పట్టాలను రద్దు చేసి ఇతరులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. జనవరిలోపు 534 ఇళ్ల పనులను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం జగనన్న కాలనీలలో విద్యుత్, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టిందన్నారు. ఎంపీడీఓ రాజేంద్ర, హౌసింగ్ ఏఈ యోగానంద్, సచివాలయ ఇంజినీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

- ‘వార్డు బాట’లో స్పందించిన మున్సిపల్ చైర్మన్ సుధీర్



భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

కుప్పం: మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ నిర్వహిస్తున్న వార్డు బాట కార్యక్రమంతో ఏళ్లనాటి సమస్య పరిష్కారమైంది. వివరాలు..స్థానిక పాతపేటలో పదేళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంతో సొంత భవనం కోసం స్థానికులు పలుమార్లు వినతి చేసినా ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ 22వ వార్డులో నిర్వహించిన వార్డుబాట కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం సమస్య ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన ఆయన పట్టణంలోని చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే 22వ వార్డులోని పైబాట, హెచ్‌పీ రోడ్డు, ఆజాద్ రోడ్డు ప్రాంతాల్లో ప్రజలు నివేదించిన సమస్యలను ఎమ్మెల్సీ భరత్‌తో చర్చించి ఎంపీ నిధులతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 22వ వార్డు ఇన్‌చార్జి అరుల్, స్థానిక కౌన్సిలర్లు , సీడీపీఓ అరుణ, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానికులు మురళి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా నవరత్నాల వెలుగులు

- మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నేతలు



పెద్దపంజాణి : హాజరైన ప్రజలు





పెద్దపంజాణి : మాట్లాడుతున్న పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డి, బైరెడ్డిపల్లె : బేలుపల్లెలో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



గంగవరం : గండ్రాజుపల్లెలో..



పుంగనూరు : వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చైర్మన్ అలీమ్‌బాషా



పుంగనూరు: బసివినాయునిపల్లెలో బుక్‌లెట్‌లు ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



చౌడేపల్లె: కొండామర్రిలో...



పులిచెర్ల : వెంకట దాసరపల్లెలో..

పెద్దపంజాణి: ప్రతి ఇంటా జగనన్న నవరత్నాల వెలుగులు విరజిమ్ముతున్నాయని, అందుకే ఆయనను ముఖ్యమంత్రిగా మరోసారి గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని కొళత్తూరు సచివాలయం వద్ద ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించి బాగారెడ్డి మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ పాలన, తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనను బేరీజు వేసుకుని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సర్పంచులు రవికుమార్, రమేష్‌బాబు, మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు కిరణ్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**గండ్రాజుపల్లె–1 సచివాలయంలో..**

గంగవరం: మండలంలోని గండ్రాజుపల్లె–1 సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి గురువారం నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేశారు. పథకాల లబ్ధి, అభివృద్ధికి సంబంధించిన బోర్డును సచివాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలు రూ.17.05 కోట్ల లబ్ధి పొందారని, నాన్ డిబిటి ద్వారా రూ.6.34 కోట్లు మొత్తం కలిపి రూ. 23.39 కోట్లు ఈ ఒక్క సచివాలయ పరిధిలోనే నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం వెచ్చించినట్టు ప్రజలకు వివరించారు.మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, రాధాక్రిష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, వైస్ ఎంపీపీ ఆదాంబాషా, సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ భాస్కర్, జేసీఎస్ కన్వీనర్ వినోద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఇది పేదల సంక్షేమ రాజ్యం**

బైరెడ్డిపల్లె: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో పేదల సంక్షేమ రాజ్యం వచ్చిందని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప అన్నారు. మండలంలోని బేలుపల్లె సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం సచివాలయ పరిధిలో ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, సర్పంచులు వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, రమణారెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్‌మొదలి, నాగరాజు, వైఎస్సార్‌సీపీ నేతలు త్రిబాజ్, రామచంద్ర, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రాభివృద్ధికి జగన్ అవసరం**

పుంగనూరు: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అవసరమని ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి అన్నారు. గురువారం బసివినాయునిపల్లెలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి , వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలసి ఏఎంసీ చైర్మన్, డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. బుక్‌లెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. పార్టీ నాయకులు జయరామిరెడ్డి, సర్పంచులు మునస్వామి, ప్రభాకర్, ఎంపీటీసీ సూరప్ప, నాయకులు నారాయణరెడ్డి, రామకృష్ణ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చూసి ఓట్లు వేయండి**

పుంగనూరు: దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని పుంగనూరులో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా కోరారు. గురువారం చెంగలాపురం రోడ్డు, తూర్పు మొగశాల, 4వ సచివాలయంలో డిజిటల్ బోర్డును కమిషనర్ నరసింహప్రసాద్, చైర్మన్ ఆవిష్కరించారు. వార్డులలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి జనాభిప్రాయం సేకరించారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతున్నట్టు చైర్మన్ పేర్కొన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, పార్టీ పట్టణ అధ్యక్షుడు జయరాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, కన్వీనర్ వరదారెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పెద్దకొండామర్రిలో..**

చౌడేపల్లె: మండలంలోని పెద్ద కొండామర్రి సచివాలయం వద్ద గురువారం సాయంత్రం ఎంపీపీ రామమూర్తి, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ జయసుధమ్మ పార్టీ జెండాను, సచివాలయం వద్ద ప్రగతి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, ఎంపీటీసీలు షాహీనా, శ్రీరాములు, సర్పంచ్ రఘురామిరెడ్డి, నేతలు నాగభూషణరెడ్డి, హస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

**వెంకటదాసరపల్లెలో..**

పులిచెర్ల(కల్లూరు): వెంకట దాసరపల్లె సచివాలయ పరిధిలో గురువారం ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా పర్యటించి వారికి చేకూరిన సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో తెలియజేశారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. జేసీఎస కన్వీనర్ ముర్వత్ బాషా, ఎంపీటీసీ పోకల చంద్ర, సర్పంచ్ లక్ష్మి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, దామోదర్, ప్రతాప్‌రెడ్డి, గోవిందరెడ్డి, రమణ, కృష్ణమూర్తి, శివ పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణ



సమావేశంలో మాట్లాడుతున్న పిడి నాగశైలజ

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణపై గురువారం పులిచెర్ల ఐసీడీఎస్ కార్యాలయంలో మూడు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. నాడు–నేడు ఫేజ్ 11బి కింద వీటిని ఆధునీకరించనున్నామని చిత్తూరు ప్రాజెక్టు డైరెక్టర్ నాగశైలజ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద ఉన్న 57 కేంద్రాలలో చేయవలసిన పనులను గుర్తించి, వాటికి అయ్యే ఖర్చును అంచనా వేయాలని ఆమె తెలిపారు. పనులకు సంబంధించి నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. సర్వశిక్షా అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ వెంకట రమణారెడ్డి, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, ఏఈ ఆదినారాయణ, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, శిరీష, రమాదేవి, మల్లీశ్వరి పాల్గొన్నారు.